క్లుప్తంగా

ధర్మసమాజ్ పార్టీ దీక్ష భగ్నం.. అరెస్టు



నిజామాబాద్‌అర్బన్: అర్హులైన పేదలకు ఇళ్లు, భూమి కేటాయించాలని, ఉచిత వైద్యాన్ని అందించాలని జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో ధర్మసమాజ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు బుధవారం రాత్రి 8 గంటలకు భగ్నం చేసి అరెస్టు చేశారు. ఆమరణ నిరాహార దీక్షలో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బీపీ షుగర్ లెవల్స్‌ను పరీక్షించారు. ఈనిరసన కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆశావర్కర్ల బస్సు జాత

నిజామాబాద్ సిటీ: ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన రాష్ట్ర బస్సు జాత నేడు జిల్లా కేంద్రానికి రానుంది. గురువారం జెడ్పీ నుంచి నాందేవ్‌వాడలోని సీఐటీయూ కార్యాలయం వరకు ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించనున్నారు. ఆశావర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బుధవారం ఎన్టీఆర్ చౌరస్తాలో భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, నాయకులు చక్రి, రాజు, వినీత్, సుజిత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాలో మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని, లేకుంటే చెరుకు రైతులతో ఉద్యమిస్తామని న్యూడెమోక్రసీ నాయకుడు ఆకుల పాపయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో రైతులతో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు వేల్పూర్ భూమయ్య, జలాల్‌పూర్ నాగయ్య, సాయిరెడ్డి, సాయిలు, పర్వయ్య, అగ్గు ఎర్రన్న, దేవన్న, కృష్ణ గౌడ్, బన్నీ, మార్క్స్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల అరుణ, సుప్రియ, సూర్య, శివాజీ, శివకుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో ప్రభుత్వ వసతి గృహ అధికారులు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చేందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్, శేఖర్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, ఆకుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



నిజామాబాద్‌అర్బన్: ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ అధికారి రవి కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని గోల్డెన్ జూబ్లీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం కళాశాల యాజమాన్యం, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం కార్యాలయ ఫైళ్లు, రిజిస్టర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు, సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫొటో, సంతకము తప్పిదం దొర్లితే సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి

చలి కాలం..





సుభాష్‌నగర్: జిల్లాలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ప్రజలు చలి బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు, దుప్పట్లను వినియోగిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో మనిషి శరీరంలో భాగమైన సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వినియోగంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలక్ట్రానిక్ పరికరాలను 10 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే స్థలాల్లో ఉంచాలి.

- సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు అధిక వేడి, చలికి తట్టుకోలేవు. ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల వల్ల ఆటోమెటిక్‌గా హ్యాంగ్(బంద్) అవుతాయి.
- ముఖ్యంగా బ్యాటరీల సామర్థ్యం తగ్గిపోవడం, హార్డ్ డిస్కులు చెడిపోవడం, టచ్ స్క్రీన్స్ పని చేయకపోవడం వంటి సమస్యలు ఉంటాయి.
- అధిక చలితో ఎలక్ట్రానిక్ వస్తువులు కుచించుకుపోయే(సింక్) తత్వాన్ని కలిగి ఉంటాయి.
- అధిక చలి, వేడి కారణంగా పరికరం ఆన్ కావడానికి కొంత సమయం పడుతుంది.

మన్నికగా ఉండాలంటే..

- ప్రతి ఇంట్లో ఎలక్ట్రానిక్ డివైజెస్ సర్వ సాధారణమయ్యాయి. అందులోనూ సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వినియోగం అధికంగా ఉంది.
- సాధారణ ఉష్ణోగ్రతలు ఉండే ప్రదేశాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులను ఉంచాలి. తేమశాతం లేని స్థలాన్ని ఎంచుకోవాలి.
- ఎలక్ట్రానిక్ వస్తువులను ఆరు బయట ఉంచొద్దు.

- అనుముల విక్రమ్ రాజ్,
అమృత కంప్యూటర్స్ యజమాని

సర్వర్ డౌన్!

- టెక్నికల్ సమస్యలతో పనిచేయని ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్
- పరిష్కరిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపికలో అధికారులకు సమస్యలు ఎదురవుతున్నాయి. సర్వర్ డౌన్ సమస్యతో దరఖాస్తుల పరిశీలన ఆలస్యమవుతోంది. నగరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెల 11న ప్రారంభించారు. బల్దియా పరిధిలో మొత్తం 57,631 దరఖాస్తులు వచ్చాయి. నగరంలోని 60 డివిజన్లలో సర్వే చేపడుతున్నారు. బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఈ సర్వేను తమ మొబైల్స్‌లో చేపడుతుఆన్నరు. లబ్ధిదారుల మొబైల్ ఫోన్ ఆధారంగా ఫోన్‌చేసి వివరాలు సేకరిస్తున్నారు.

సర్వేకు ప్రత్యేకంగా మొబైల్ యాప్ 'ఇందిరమ్మ ఇళ్లు' యాప్‌ను తయారు చేసింది. అయితే రెండు రోజుల నుంచి ఈ యాప్ సరిగా పనిచేయడం లేదు. సర్వర్ డౌన్ అయింది. ఇందులో కొన్ని మార్పులు, చేర్పులు కూడా చేయనుంది. వివరాలు సేకరించిన తర్వాత దరఖాస్తుదారులకు సొంత ఖాళీ స్థలం ఉంటే ఆ స్థలంలో లబ్ధిదారుడిని నిలబెట్టి ఫొటో తీయాలి. ఆ ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ ప్రక్రియతో సర్వేకు ఎక్కువ సమయం పడుతోంది.



ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్, లాగిన్ పాస్‌వర్డ్

మోడిఫైడ్ చేసిన యాప్‌లో ఫోటో తీసి అప్‌లోడ్‌వేసే ప్రక్రియను తొలగించారు. ఇకపై కేవలం దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేస్తే సరిపోతుంది. దరఖాస్తుదారుడు అర్హుడా కాదా అనే ఆప్షన్‌ను కూడా తొలగించారు. ఈ ఆప్షన్‌ను ఉన్నతాధికారులకు ఇచ్చారు.

సమస్యలు సరిచేశాం

జిల్లాలో ఇందిరమ్మ సర్వే కొనసాగుతోంది. సర్వర్‌లో సమస్యల వల్ల కొంతమేర అంతరాయం కలిగింది. మంగళ, బుధవారాలు మొబైల్ యాప్‌లో సాంకేతిక సమస్యలు వచ్చాయి. జిల్లాలో 300 మొబైల్ యాప్ యూజర్ల ద్వారా సర్వే కొనసాగుతోంది. బల్దియాలో 30 మంది మాత్రమే ఇందిరమ్మ యాప్‌ను వాడుతున్నారు. ప్రస్తుతం ఈ యాప్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. సర్వే యథావిధిగా సాగుతోంది. - కార్తీక్, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్



రోడ్డుపై చెత్తాచెదారం

జెండాగల్లీలో రోడ్డుపైనే చెత్తాచెదారం వేయడంతో రోడ్డంతా వ్యాపిస్తోంది. దీనికితోడు పక్కనే ఉన్న డ్రైనేజీలో చెత్త పడి నిండుతుంది. దీంతో ఆ ప్రాంతమంతా మురుగువాసనతో కంపు కొడుతోంది. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తీసివేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ – నిజామాబాద్

సీఎం కప్ పోటీలకు గురుకుల విద్యార్థులు



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నళిని

డిచ్‌పల్లి: హైదరాబాద్ ఈ నెల 21 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, పీఈటీ శ్రీలత, అకాడమీ కోచ్ వేముల మౌనిక పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో ఈ నెల 21వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు ఇందల్వాయి గ్రామానికి చెందిన కొటాల శ్రీకర్ ఎంపికైనట్లు బేస్ బాల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, సొప్పరి వినోద్ తెలిపారు. శ్రీకర్ ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ సీఈసీ చదువుతున్నాడు. శ్రీకర్‌ను బేస్‌బాల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జిల్లా సాఫ్ట్‌బాల్ కార్యదర్శి మర్కంటి గంగామోహన్, ఫిజికల్ డైరక్టర్ కొటాల సంజీవ్, కోచ్ నరేశ్ అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: టీఎన్జీవోస్ నిజామాబాద్ అర్బన్, రూరల్ నూతన కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అర్బన్ అధ్యక్షుడిగా జాకీర్ హుస్సేన్, కార్యదర్శిగా ఎన్ మారుతి, రూరల్ అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసింది. ఎన్నికల నిర్వహణ అధికారులుగా వనమాల సుధాకర్, సంజీవయ్య, దినేశ్‌బాబు, విశాల్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, దినేశ్, మంజుల, అతిక్, జాకీర్ హుస్సేన్, మహేందర్, ప్రకాశ్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు 'రెయిన్‌బో' విద్యార్థులు



నిజామాబాద్ రూరల్: మాధవనగర్‌లో ఉన్న రెయిన్‌బో హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి లగోరి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కీర్తి, కరస్పాండెంట్ శ్రీధర్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి లగోరి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని అన్నారు. అదే విధంగా నిత్యశ్రీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జనవరి 21, 22, 23 బిహార్‌లో నిర్వహించే లగోరి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుందని వారు పేర్కొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జాతీయ స్థాయి క్రీడాకారులను ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలకు చెందిన గోసంగి రిత్విక్ జమ్ము కాశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో, వొల్కాజీ చందన ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్–14 వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థికసాయం అందజేత

సిరికొండ: తైక్వాండో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి పూజితకు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉమ్మాజీ నరేశ్ రూ. పది వేల ఆర్థికసాయం అందజేశారు. గూపన్‌పల్లికి చెందిన శ్రీరాగ పూజిత మధ్యప్రదేశ్‌లో నిర్వమించే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైంది. పోటీలకు వెళ్లడానికి రవాణా ఖర్చుల కోసం ఈ నగదును అందించినట్లు ఆయన తెలిపారు.

టెలికాం సేవలపై అవగాహన



సిరికొండ: మండలంలోని సర్పల్లి తండాలో ఉన్న కేజీబీవీలో ట్రాయ్ సంస్థ సభ్యులు టెలికాం సేవలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 2025 నాటికి ఏడు లక్షల గ్రామాల్లో ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ట్రాయ్ సభ్యుడు ప్రభాకర్ రావు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పర్వీన్, డీఈ రమేశ్, ఎస్డీఈ నవీన్‌గౌడ్, జేఈ తిరుపతిరెడ్డి, ఏఏస్పై బాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకష్ట చతుర్థి

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వినాయక ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంకష్ట హర చతుర్థి సందర్భంగా నగరంలోని శ్రీ సార్వజనిక గణేష్ మండలి గణపతి ఆలయంలో, బొడ్డెమ్మ చెరువు వద్ద ఉన్న శ్రీమహాగణపతి, గాయత్రి నగర్‌లో ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామి, మున్సిపల్ వద్ద ఉన్న శుభం కరోతి గణపతి ఆలయంలో బుధవారం ఉదయం గణనాథునికి పంచామృతాభిషేకము, గరిక పూజ నిర్వహించారు. శ్రీసాయికృప షిరిడినగర్‌లో ఉన్న శ్రీభూలక్ష్మీ మాత ఆలయంలో హోమం చేశారు. ఆలయ చైర్మన్ భూషణ్‌చారి, మచ్చ చంటయ్య, ఆలయ అర్చకులు సంజయ్‌శర్మ, సభ్యులు శ్రీనివాస్, భూపాల్, శ్రావణ్, భక్తులు పాల్గొన్నారు.

దిల్‌రాజును సన్మానించిన శేఖర్‌గౌడ్



నిజామాబాద్ సిటీ: తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సినీ నిర్మాత దిల్‌రాజును పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్ హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో దిల్‌రాజు సోదరుడు నర్సింహారెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె



నిజామాబాద్‌అర్బన్: సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించి, తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు కోరారు. వీరికి పీఆర్టీయూ నాయకులు సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. సమ్మెలో విజయ్, గంగామణి, ప్రకాశ్, రవి కిరణ్ జాన్, సత్యపాల్, గంగాధర్, రాణి, సుప్రజ, పద్మ పాల్గొన్నారు.

5వ డివిజన్ బూత్ కమిటీలు..



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ కమిటీలను బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు జంగిటి ఆనంద్‌కుమార్, ఇన్‌చార్జి అంబదాస్ సమక్షంలో ఎన్నిక చేపట్టారు. 83వ బూత్ అధ్యక్షుడిగా రాజేశ్ మర్రి, 84వ బూత్ అధ్యక్షుడిగా తోఫారం భాస్కర్, 85వ బూత్ అధ్యక్షుడిగా ప్రసాద్ గడ్కోల్, 86వ బూత్ అధ్యక్షుడిగా శివ శంకర్ చారి, 87వ బూత్ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్, 88, 89, 90వ బూత్ అధ్యక్షులుగా బంటు నిఖిల్, రాకేశ్, సాయిరాం ఎన్నికయ్యారు. అనంతరం వీరిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యాదల నరేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒలింపిక్ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు..



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో నూతనంగా ఎన్నికైన ఒలింపిక్ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్‌రెడ్డి, మల్లారెడ్డిలను జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి బుధవారం సన్మానించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జగదీశ్ యాదవ్, అరవింద్, గాదరి సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం ఏర్పాటు



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారంలో జ్ఞానోదయ మహిళా సంఘం సభ్యురాలు గంగామణికి మంజూరైన నాటు కోళ్ల ఫారంను ఏపీడీ రవీందర్ బుధవారం ప్రారంభించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీపీఎం సంధ్యారాణి, మారుతి, ఏపీఎం మహేశ్, రవికుమార్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు ప్రతిభ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని డీఈవో అశోక్ అన్నారు. బుధవారం నగరంలోని రాధాకృష్ణ పాఠశాలలో జిల్లాశాస్త్ర ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, గోవర్ధన్ చారి, సాయిబాబా, గంగా కిషన్, సాయినాథ్, మధుసుదనాచారి, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి వైద్య పరికరాలు అందజేత



ఇందల్వాయి: ఇందల్వాయిలో టోల్‌ప్లాజా నిర్వహిస్తున్న అతంగ్ టోల్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. ఐదు లక్షల విలువైన వైద్య పరికరాలను బుధవారం అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి కీలకమైన గోల్డెన్ హవర్‌లో చికిత్స అందించేందుకు ఈ పరికరాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్లు అనిల్ సింగ్, చలపతిరావు, జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్, కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో సంతోష్ కుమార్, హెచ్ఈవో శంకర్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	94,200
22 క్యారెట్స్	73,075		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	60	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	15	30
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	20	50	కరివేపాకు	50	70
మెంతికూర	25	30	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	40	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-1.30,7.00
- స్క్రీన్-2 పుష్ప-2(తెలుగు)-11.00,4.30, 9.30
- స్క్రీన్-3 మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.30,10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
- స్క్రీన్-2 ఫియర్(తెలుగు)-11.45, మిస్‌యూ(తెలుగు)-2.20, పుష్ప-2 (తెలుగు)-5.10,9.15
- స్క్రీన్-3 ప్రణయ గోదారి(తెలుగు)-11.10, పుష్ప-2(హిందీ)- 2.20,6.25,10.30
- స్క్రీన్-4 పుష్ప-2(హిందీ)-10.00, పని(తెలుగు) -2.05, మిస్‌యూ-5.10,10.35, ఫియర్(తెలుగు)- 10.35

- లలితామహల్ మిస్‌యూ (తెలుగు)
- దేవి పని(తెలుగు)
- నటరాజ్ పుష్ప-2 (హిందీ)
- విజయ్ పుష్ప-2 (తెలుగు)

సంక్షిప్తం

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సిరికొండ: మండలంలోని కొండాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని హైదరాబాద్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి నిధుల మంజూరు గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. దేవాదాయ శాఖ ద్వారా రూ. 35 లక్షలు త్వరలో మంజూరవుతాయని ఎమ్మెల్యే వారితో తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరడి శ్రీధర్, ఆకుల జగన్, ఆలయ కమిటీ చైర్మన్ గోపు మోహన్, సాయిలు, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

సుంకరి గంగాధర్‌కు..

నిజామాబాద్ రూరల్: ఓయూ నుంచి తెలుగు విభాగంలో డాక్టరేట్ సాధించిన డాక్టర్ సుంకరి గంగాధర్‌ను తెలుగు పాఠశాలల సముదాయం ముబారక్ నగర్‌లో పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, కాంప్లెక్స్ సెక్రటరీ కాసర్ల, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతల శ్రీనివాస్ గుప్తా, రాం ప్రసాద్, నరేంద్రమూర్తి, దేవన్న, భూమన్న, కైలాస్, అరుంధతి, వినోద, విమల, లలిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ధర్నా

డిచ్‌పల్లి: జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బుధవారం డిచ్‌పల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట టీయూసీఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మురళి, గంగాధర్, రవి, సురేశ్, పోశెట్టి, సంజు, సాయిలు, దుర్గ, రాజేశ్వర్, కృష్ణ, రమేశ్, రవి, మహేశ్, బాలు పాల్గొన్నారు.

పిట్ల ఎల్లన్నకు ఘన నివాళి

నిజామాబాద్ సిటీ: రైతాంగ ఉద్యమ నాయకుడు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ దివంగత నాయకుడు పిట్ల ఎల్లన్నకు పార్టీ నాయకులు బుధవారం ఘన నివాళులు అర్పించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. నాయకులు శివకుమార్, గోపాల్, రమేశ్, మోహన్, రాజు, ఎల్లప్ప, నర్సింగ్ రావు, మల్లేశ్, సాయిలు పాల్గొన్నారు.

ఎక్స్‌లెన్సీ అవార్డుకు బోర్గాం(పి) స్కూల్ ఎంపిక

మోపాల్: హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్సీ అవార్డు–2024కు బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు హెచ్‌ఎం శంకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అత్యధిక విద్యార్థులు చదువుతున్న పాఠశాల (923)గా బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌కు పేరుందని అన్నారు. చదువుతోపాటు విద్యార్థుల క్రమశిక్షణకు ఈ పాఠశాల ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఇచ్చే ఈ అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. ఈనెల 23న ఈ అవార్డును పాఠశాలకు అందజేస్తారని శంకర్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

సిరికొండ: మండలంలోని తాటిపల్లిలో షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు బుధవారం తెలిపారు. మలావత్ సుగుణ అనే ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ప్రమాదంలో రూ. రెండు లక్షల నగదుతో పాటు, నిత్యావసర సరుకులు, వస్తువులు, బియ్యం దహనమైనట్లు తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. రూ. నాలుగులక్షల నలభైవేల ఆస్తి నష్టం సంభవించినట్లు ఆయన పేర్కొన్నారు.